ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ సిబ్బంది

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కావలిలో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడిని ఖడిస్తూ స్థానిక ఎపిఎస్ ఆర్‌టిసి వన్‌డిపో ఎదుట ఆదివారం ఆర్టీసీ ఉద్యోగుల సంఘం జేఏసి నేతృత్వంలో డ్రైవర్లు, కండెక్టర్లు ధర్నా చేశారు. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ కావాలిలో కారుకు దారి ఇవ్వని లేదనే కారణంతో విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్‌పై అత్యంత దారుణంగా దాడి చేసిన వారిని అరెస్టు చేయాలన్నారు. ఈ ఘటనపై స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా జేఏసి నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్‌డిపో డ్రైవర్లు, కండేక్టర్లు పాల్గొన్నారు.

- విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవం
- 'పద్యానికి పట్టాభిషేక' ర్యాలీ
- 'సమతా స్వాప్నికుడు' పుస్తకావిష్కరణ
- విద్యార్థులకు బహుమతులు ప్రదానం
- అలరించిన నృత్యరూపకం

వేగుచుక్క 'వేమన'

వేమనకు నీరాజనం ప్రదర్శన ర్యాలీ

ప్రజాశక్తి - తిరుపతి

'ఒక సూర్యబింబం... ఒక దీపస్తంభం.. ఒక జ్ఞానసంద్రం..ఒక ధైర్యశిఖరం ...వేమన్న పద్యం...వేనోళ్ల వాదం..' అంటూ వేగుచుక్క.. వేమన విజ్ఞాన కేంద్రం తిరుపతి నగర నడిబొడ్డున యశోదానగర్‌లో వందలాది మేధావులు, కవులు, రచయితలు, విద్యార్థుల మధ్య ఉత్సాహపూరిత వాతావరణంలో, స్ఫూర్తిదాయకంగా ఆదివారం ప్రారంభమయ్యింది.. తొలుత టిటిడి పరిపాలనా భవనం నుంచి 'వేమన పద్యాలకు పట్టాభిషేకం' అంటూ పద్యాలాపన చేస్తూ వేమన విజ్ఞాన కేంద్రం వరకూ ర్యాలీ సాగింది. ప్రముఖ పాత్రికేయులు, విశ్లేషకులు తెలకపల్లి రవి, మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం ప్రారంభించారు. పలవలి రామకృష్ణారెడ్డి సమావేశ మందిరాన్ని ఆయన కుమార్తె పలవలి కుసుమకుమారి, ఎజి యతిరాజులు సమావేశ మందిరాన్ని ఆయన భార్య ఎజి చంద్రమ్మ ప్రారంభించారు. వేమన పద్య చిత్రలేఖన ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. బాలభవన్ విద్యార్థులు ప్రదర్శించిన వేమన పద్య నృత్య రూపకం సభికులను ఆలోచింపజేసింది. సభకు బాలోత్సవ గౌరవాధ్యక్షులు టెంకాయల దామోదరం అధ్యక్షత వహిస్తూ వేమన పద్యం ప్రాముఖ్యతను వివరించారు. వర్షానికి తడవనివారు, వేమన పద్యాలు ఒకట్రెండైనా రానివారు ఎవరూ ఉండరన్నారు.

స్వాగతం పలుకుతున్న కన్వీనర్ ఎం.నాగార్జున

కాలానికంటే ముందు నడిచిన వ్యక్తి వేమన
: తెలకపల్లి, విఠపు



తెలకపల్లి రవి, విఠపు బాలసుబ్రమణ్యం సభను ఉద్దేశించి మాట్లాడుతూ వేమన అప్పట్లోనే కాలానికంటే ముందు నడిచిన వ్యక్తని, నేటికీ కాలంతో పాటు నడుస్తున్న వ్యక్తని కొనియాడారు. వేయి తలపులు సంఘర్షిస్తూ ప్రశ్నించేవారికి విజ్ఞాన కేంద్రం కేంద్రమవ్వాలన్నారు. ఆంధ్రులంటే ఆరంభశూరులనే తేలిక భావం జనంలో ఉందని కానీ ఆనాడే వేమన 'పట్టుబట్టరాదు..పట్టి విడువరాదు.. పట్టినేని బిగియ పట్టవలయు.. పట్టి విడుచుటకన్నా పడి చచ్చుట మేలు' అని విచక్షణతో సరైన మార్గం ఎంచుకోవాలని సూచించారు. సమాజానికి హేతబద్ధ ప్రశ్నలను నేర్పించిన మహాకవి వేమన సూచించిన మార్గంలో భవిష్యత్ తరాలు నడవాలన్నారు. సమాజం పట్ల బాధ్యతతో ప్రశ్నించిన ఎవరికైనా ప్రజలంతా అండగా నిలవాలని, ఇటీవల అరెస్టయిన న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ అరెస్టు సందర్భంగా అలా జరగకపోవడం బాధాకరమని అన్నారు. ఆధునిక కవిత్రయం అంటే వేమన, గురజాడ, శ్రీశ్రీ అని ఉద్ఘాటించారు. వారి భాషలోనూ, భావాల్లోనూ విప్లవాత్మక సందేశం ఉందన్నారు. నాటికీ నేటికీ వేమన పద్యాలు కాలానుగుణంగా ప్రాచుర్యం పొందుతూనే ఉన్నాయన్నారు.

సమాజ గమన సూత్రాలు చెప్పారు
: ఆచార్య కుసుమ కుమారి

నేటి సమాజ గమన సూత్రాలను ఆనాడే తన పద్యాల రూపంలో తెలియజేసిన మహాకవి వేమన అని మాజీ వీసీ ఆచార్య కుసుమకుమారి అన్నారు. తన తండ్రి పేరుతో సమావేశ మందిరాన్ని వేమన విజ్ఞాన కేంద్రంలో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. తమను తమ తండ్రి పలవలి రామకృష్ణారెడ్డి భౌతికవాద దృక్పధంతోనే పెంచారని గుర్తు చేశారు. త్వరలోనే ప్రారంభించబోయే గ్రంథాలయానికి తనవంతు సాయంగా రూ. 50వేలు ఇస్తున్నట్లు సభావేదికపైనే ప్రకటించారు.

రైతుగా ఉండటమే ఇష్టం
: డాక్టర్ లింగుట్ల రమేష్‌నాథ్

తనకు డాక్టర్‌గా కంటే భూమిబిడ్డగా, రైతుగా ఉండటమే ఇష్టమని డాక్టర్ లింగుట్ల రమేష్‌నాథ్ అన్నారు. సమాజ సేవలో వేమన విజ్ఞాన కేంద్రం ఇప్పటికే చేస్తున్న కృషిని అభినందించారు. తనవంతు సాయం ఎపుడూ ఈ కేంద్రానికి ఉంటుందని చెప్పారు. ఈ కాలపు వికృత పోకడలను ఆనాడే గుర్తించి నిజాన్ని నిక్కచ్చిగా జనానికి వల్లెవేసిన వేమన ఆశయ సాధన కోసం తిరుపతివాసులంతా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి కేంద్రంగా ఈవిజ్ఞాన కేంద్రం ఉండాలన్నారు.

వేమన దివిటిని భవిష్యత్ తరాలకు
: కొలకలూరి మధుజ్యోతి

వేమన అందించిన స్ఫూర్తిదాయకమైన పద్యాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ఓ యజ్ఞంలా విజ్ఞాన కేంద్రం పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ రచయిత్రి కొలకలూరి మధుజ్యోతి అన్నారు. సమాజంలోని రుగ్మతలపై వేగుచుక్కలా వేమన పద్యాల ప్రభావం ఎప్పటికీ ఉంటుందన్నారు. వేమనను విశ్వకవిగా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు.

వేదికపై మాట్లాడుతున్న విఠపు

తిరుపతివాసుల్లో ఐక్యత ఉంది
: కెవి చౌదరి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు

తిరుపతి వాసుల్లో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అనాదిగా ఐక్యత ఉంది. వారందరి సహకారంతో బాలోత్సవం విజయవంతమయ్యింది. భవిష్యత్ తరాల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాలన్నింటికీ ఛాంబరాఫ్ కామర్స్ సహకారం ఎపుడూ ఉంటుంది.

వాస్తవాలకు విరుద్ధంగా సోషల్ మీడియా : ఎజి అరవింద్

వాస్తవాలకు విరుద్ధంగా సోషల్ మీడియాలో మంచి కంటే చెడే ఎక్కువగా ప్రచారం జరుగుతోందని, కులం మతం, ప్రాంతీయ భావాలతో మనుష్యుల దూరం పెరుగుతోందని ప్రముఖ అనువాదకులు ఎజి యతిరాజులు కుమారుడు ఎజి అరవింద్ అన్నారు. ఈ రుగ్మతలు పోవాలంటే నేటి తరానికి వేమన సాహిత్యం అవసరమని అన్నారు. విజ్ఞాన కేంద్రంలో తన తండ్రి పేరుతో సభామందిరం ఏర్పాటు చేయడం మరచిపోలేని జ్ఞాపకంగా మిగులుతుందన్నారు.

కార్యక్రమంలో రాయలసీమ సాహితీవేత్త భూమన్, ప్రాచ్య పరిశోధనా సంస్థ సంచాలకులు డాక్టర్ పిసి వెంకటేశ్వర్లు, కస్తూరిబా గాంధీ ట్రస్టు అధ్యక్షులు పిసి రాయల్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ తిరుపతి అధ్యక్షులు మోహన్ కుమార్ రాజు, రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజ్‌కుమార్, రాయలసీమ మిమిక్రీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు విజయ్‌కుమార్, విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథరెడ్డి, రీజినల్ సైన్స్ సెంటర్ డైరెక్టర్ శ్రీనివాస నెహ్రూ, హంస అవార్డు గ్రహీత యండపల్లి భారతి, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత పల్లెపట్టు నాగరాజు, అభినవ వేమన పత్తిపాటి రమేష్‌నాయుడు, ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షులు తమటం రామచంద్రారెడ్డి, శిల్ప కళాశాల కళాకారుడు డాక్టర్ సాగర్ గిన్నె, విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు మల్లారపు నాగార్జున, నడ్డి నారాయణ, రెడ్డెప్ప, సుంకర రెడ్డెప్ప, సాయిలక్ష్మి, అవనిగడ్డ పద్మజ, గురునాథం, పసల మునిరామయ్య ఉన్నారు.

వేమన విజ్ఞాన కేంద్రం ఈనాటి అవసరం
: ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి

మన సమాజం శాస్త్ర సాంకేతిక రంగాల్లో గొప్ప విజయాలు సాధిస్తున్నా, చాలా విషయాల్లో మధ్యయుగ అవశేషాల నుంచి బయటపడలేకపోతున్నది. వేమన వీరబ్రహ్మంలు సామాజిక రుగ్మతలను ఆనాడే విమర్శించారు. అవి యధాతధంగానే రూపం మార్చుకొని ఇంకా కొనసాగుతున్నది. నిజానికి అవి ఇప్పుడు కార్పొరేట్ రూపం తీసుకున్నాయి. వాటిని నిర్మూలించేందుకు ఇకపోతే మన సమాజం మానవీయ గుణాన్ని నిలుపుకోజాలదు. ఆధునిక సమాజం అనిపించుకోదు. అందుకే వేమన విజ్ఞాన కేంద్రం ఈనాటి అవసరం. ఈదృష్టితోనే విజ్ఞాన కేంద్రం పనిచేస్తుందని నమ్ముతున్నాను. అనారోగ్య కారణం వల్ల ప్రారంభోత్సవానికి రాలేకపోయినందుకు చాలా బాధగా ఉంది. ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెలకపల్లి రవి, విఠపు బాలసుబ్రమణ్యం, ఆచార్య కుసుమ కుమారి ఇతర అతిథులకు 'సమతా షాప్నికుడు వేమన 'సంచిక రూపకల్పనలో భాగస్వాములైన సం పాదకవర్గం, వ్యాసకర్తలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

వేమన పద్య నృత్యరూపకం

జోసఫ్ రాజుకు నేషనల్ అవార్డు

అవార్డును అందుకున్న సపోర్టు సంస్థ అధ్యక్షులు జోసెఫ్‌రాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : ఉత్తమ సామాజిక సేవకు గాను అబ్దుల్ కలాం ఎక్సెన్సీ పీస్ నేషనల్ అవార్డును సపోర్ట్ సంస్థ ప్రెసిడెంట్ జోసఫ్ రాజు అందుకున్నారు. ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పాండిచ్చేరి నగరంలో సన్‌బాగ్ కన్వెన్షన్ సెంటర్‌లో సపోర్ట్ సంస్థ అధ్యక్షులు పి.జోసఫ్ రాజు 2023 అబ్దుల్ కలాం ఎక్సెన్సీ పీస్ నేషనల్ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా జోసెఫ్ రాజ్ మాట్లాడుతూ ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు తాను చేస్తున్న సేవలను గుర్తించి నేషనల్ పురస్కారం ఇవ్వడం చాలా ఆనందంగా ఉదన్నారు. తమ సంస్థ ద్వారా నిరాశ్రయులకు, అభాగ్యులకు, క్యాన్సర్ బాధితులకు ఆర్థిక సహాయం అందజేయడం, చదువు లేని పెద్దలకు అక్షరతా కార్యక్రమాలు నిర్వహించడం, నిరాశ్రయులకు వైద్యశిబిరాలు నిర్వహించటం వీటితోపాటు పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలలో చైతన్యం తేవడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సేవలను గుర్తించి నేషనల్ అబ్దుల్ కలాం ఎక్సెన్సీ పీస్ అవార్డుకు ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జోసెఫ్ రాజును సత్కారంతోపాటు మెడల్, సర్టిఫికెట్ మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ జె.హరిదాస్, రిటైర్డ్ జడ్జి ఆంధ్రప్రదేశ్ డాక్టర్ కాత్రివేల్ ఆల్ ఇండియా ఈఎంసి ఫౌండేషన్, కోయంబత్తూర్ డాక్టర్ గుణవంత మంజు కన్నడ ఫిలిం డైరెక్టర్ భాస్కరన్, సూపరింటెండెంట్ ఆఫ్ సెంట్రల్ ప్రిజం పాండిచ్చేరి సి.రాజేంద్రన్, టిబిసి ఇంటర్నేషనల్ ఎన్విరాన్మెంటల్ యుఎస్ఏ శీతల దేవి, ఆలిండియా సెంటర్ ఫర్ కల్చరల్ స్టడీస్ చెన్నై బాల కనకనాథన్, జనరల్ సెక్రెటరీ పాండిచ్చేరి స్టేట్ పాల్గొన్నారు.

పోలీస్ శునకం జెస్సికి ఘనంగా దహన క్రియలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు పట్టణంలోని డాగ్‌స్క్వాడ్ విభాగం ఆవరణలో జెస్సి అనే పోలీస్ శునకం ఆదివారం క్యాన్సర్‌తో మరణించింది. దాదాపు తొమ్మిది ఏళ్ళ 8నెలల పాటు పోలీసు డిపార్టుమెంటుకు సేవలందించిన జెస్సి అనే పోలీసు శుకనానికి జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వర రావు పర్యవేక్షణలో దహన క్రియలను ఆర్ఐ అడ్మిన్ నీలకంటేశ్వర రెడ్డి పోలీస్ డాగ్‌స్క్వాడ్ యూనిట్‌లో నిర్వహించారు. ఆర్ఐ జెస్సికి శాలువా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీసు విధుల్లో జెస్సి చేసిన సేవలను కొనియాడారు. పలు కేసుల దర్యాప్తుల్లో జెస్సి చేసిన సేవలను అభినందించారు. ఆర్ఐ అడ్మిన్‌తో పాటు ఆర్ఎస్ఐ రాంమోహన్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జి ఏఆర్ఎస్ఐ రఘు హాజరయ్యారు.

సిపిఐ కార్యాలయంపై దాడి దారుణం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తమిళనాడు రాజధాని చెన్నైలోని టీనగర్‌లో గల సిపిఐ (బాలన్ ఇల్లం) కార్యాలయంపై కొంతమంది దుండగులు రాళ్లు , మద్యం సీసాలతో దాడి చేయడాన్ని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజన్ తీవ్రంగా ఖండించారు. పార్టీ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతున్న సమయంలో రాళ్లతో, మద్యం సీసాలతో దాడి చేయడం శోచనీయమన్నారు. దాడి చేసిన వారిని అరెస్టు చేయడమే కాకుండా వీరి వెనుక ఉన్నటువంటి పాత్రధారులను, సూత్రధారులను గుర్తించి నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాన్ని, తమిళనాడు రాష్ట్ర పోలీస్ ఉన్నత అధికారులకు సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు జిల్లా సెక్రటరీ నాగరాజన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మెంబర్స్ విసి. గోపీనాథ్, దాసరి చంద్ర విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర పోలీసు శాఖ ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

జగన్ పాలనలోనే బీసీలకు న్యాయం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగన్ పాలనలోనే బీసీలకు సముచిత న్యాయం కల్పించడం జరిగిందని వైసిపి జిల్లా అధ్యక్షులు ఎంఎల్‌సి భరత్ అన్నారు. ఆదివారం స్థానిక బీసి భవన్‌లో వన్నికుల క్షత్రియుల సమావేశం చిత్తూరు నగర డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భరత్ మాట్లాడుతూ అసెంబ్లీ స్థానాలు, కార్పొరేషన్ ఛైర్మెన్ పదవులతో బీసీలకు సముచిత స్థానం కల్పించడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. బీసీలను మోసపుచ్చేలా కల్లబుల్లి మాటలు చెబితే నమ్మే పరిస్థితిలో బిసిలు లేరన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను గెలిపించేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మరోమారు జగన్ సిఎం కావడం ఖాయమని అన్ని వర్గాలకు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు బీసీలకు సముచిత స్థానం కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు, బీసి నాయకులు జ్ఞాన జగదీష్, భూపేష్ గోపినాథ్ పాల్గొన్నారు.

'సంచార జాతుల వారు సొసైటీలుగా ఏర్పడాలి'

సమావేశంలో మాట్లాడుతున్న భరత్‌భాయ్ బాబుభాయ్ పట్నీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సంచార జాతులకు వారివారి కులవృత్తులలో నైపుణ్యం పెంచుకోని కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని డి-నోటిఫైడ్, సంచార, సెమీ సంచార కమ్యూనిటీల అభివృద్ధి, సంక్షేమ బోర్డు సభ్యుడు భరత్‌భాయ్ బాబుభాయ్ పట్నీ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం చిత్తూరు పట్టణంలోని ప్రైవేట్ కళ్యాణ్ మండపంలో జిల్లాలోని సంకరజాతుల కులాలవారి అభివృద్ధి కొరకు నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంచార జాతుల కులగణన చేయాలి, ఎంబిసి కార్పోరేషన్ ద్వారా సంచార జాతుల వారికి రుణాల మంజూరు చేయాలని, సంచార జాతుల వారికి గృహనిర్మాణంలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో సంచార జాతుల కులాలు వారి వృత్తి నైపుణ్యంను పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. పిల్లలందరినీ చదివించుకుని కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని, విశ్వకర్మ యోజన పథకంను అర్హులైన పెద్ద కుటుంబాలు ఉపయోగించుకోని అభివృద్ధి చెందాలన్నారు. సంచార జాతుల జీవన విధానంలో మార్పులు తీసుకురావాలన్నది కేంద్ర ప్రభుత్వం ముఖ్యఉద్దేశమని తెలిపారు. శనివారం తిరుపతి, చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాలందు పర్యటించి సంచార జాతుల్లో వారి జీవనవిధానం వారి సాధకబాధలను వారిని అడిగి తెలుసుకోవడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం సంచార జాతులకు అములు పరుస్తున్న వివిధ సంక్షేమ పథకాలు వారికి వివరించడం, కేంద్ర ప్రభుత్వం అందజేసి సంక్షేమ ఎలాపొందాలన్న వివరాలను వివరించడం జరిగిందన్నారు. ఇక్కడ సంచార జాతుల స్థితిగతులు తెలుసుకోవడం జరిగిందని దీనికి సంబంధించి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు పి.కుమార్ మహీంద్ర, చిత్తరంజన్, డోలకృష్ణ, డాక్టర్ ఫణీంద్ర, మధుసూదన్, జయలక్ష్మి, సంచార జాతుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన

ప్రజల పట్ల బాధ్యతగా ఫ్రెండ్లీ పోలీస్

ఇంటర్వ్యూ

జిల్లా ఎస్పీ వై. రిషాంత్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

పోలిసింగ్ స్కిల్క్స్ విజిబుల్ పోలీసింగ్ పెంచే విధంగా పోలీసులు పని చేసేలా ప్రజలకు బాధ్యతగా వ్యవహరించే ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా నేరాల అదుపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇటు పోలీసులకు ఎప్పటికప్పుడు శిక్షణ ఇస్తూ ప్రజల్లో అవగాహన పెంచడం జరుగుతోంది. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ళ నుంచి ప్రజలను కాపాడేలా అవగాహన కల్పిస్తున్నాం. ఎర్రచందనం, నాటుసారా, ఇసుకు అక్రమ రవాణ నేరస్తులపై ఉక్కుపాదం మోపుతూ పీడీ యాక్టులు నమోదు చేస్తున్నాం. ఇటీవల నలుగురు రౌడీ షీటర్లపై పీడీ యాక్ట్ నమోదు చేశామని జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి తెలిపారు. ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో ఎస్పీ పోలీస్ కార్యక్రమాలను తెలియజేశారు.

ప్రజాశక్తి: రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎలాంటి ముందుస్తు చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్పీ: రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అసరమైన శిక్షణ ఇవ్వడం జరిగింది. ముందుగా అల్లర్లు, గోడవులు జరిగే పోలింగ్ బూతులు ప్రాంతాల గుర్తించడం జరుగుతుంది. రౌడీ షీటర్లను ఎన్నికల ముందు అదుపులోకి తీసుకోనున్నాం. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేలా నగదు, బహుమతులను పంపిణీపై ప్రత్యేక నిఘా ఉంటుంది.

ప్రజాశక్తి: శాంతి భద్రతలు కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలేమిటి?

ఎస్పీ: ప్రతినెలా నేరసమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతోంది. ఆ నెల రోజుల్లో జిల్లాలో చోటు చేసుకుంటున్న సంఘటనలన సమీక్షించుకొని ప్రజలకు ఎలాంటి రక్షణ కల్పించాలనే అనే అంశాలను సమీక్షించడం జరుగుతుంది. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, క్రికెట్ బెట్టింగ్‌లపై నిఘా, చట్టవ్యతిరేక, అసాంఘీక కార్యాక్రమాలకు అడ్డుకట్ట, అక్రమ మద్యం అమ్మకాలు, రవాణా, గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా, మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే అనార్థలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా సమావేశాలు నిర్వహించడం జరుగుతోంది. మహిళా పోలీసులచే మహిళలకు, విద్యార్థినులకు సమాజంలో జరిగే నేరాలు, సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సులు నిర్వహించి చైతన్య పరస్తూ శాంతి భద్రతల పరిరక్షణ, నేర నివారణ కోసం పగలు, రాత్రి బీట్ సిస్టంను బలోపేతం చేస్తున్నాం.

ప్రజాశక్తి : సైబర్ నేరగాళ్ళు నుంచి అప్రమత్తంగా ఉండాలంటే ఏం చేయాలి?

ఎస్పీ: సైబర్ నేరగాళ్ళ నుంచి అప్రమత్తంగా ఉండాలి. ఇందుకోసం సాంకేతిక పరిజ్ఞానం కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉంది. అజ్ఞాత వ్యక్తులను మన మెయిల్ ఐడి ఇవ్వడం, బ్యాంకు నెంబర్ చెప్పడం, పాస్‌వోడ్ చెప్పడం వంటి చేయరాదు. అజ్ఞాత వ్యక్తుల నుండి వచ్చే మెయిల్స్‌లోని లింకులను ఓపెన్ చేయకుండా తిరస్కరించాలి. పొరపాటున లింక్‌లను క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలో నగదు మొత్తం మాయం అయ్యే ప్రమాదం ఉంది. యాప్ ద్వారా లోన్ ఇస్తామని ఫోన్ చేసిన వాటిని తీసుకోకూడదు. వాటి వెనక ప్రమాదం ఉందనే విషయాన్ని గ్రహించాలి. మీకు ఏవైనా ఎవరిమీదైనా ఇలా జరిగిన లేదా భాదితులే కాకుండా భాదితుల బంధువులు, తెలిసిన వారు కూడా మౌనం వీడి మోసపోయాం అని గ్రహించిన తక్షణమే సైబర్ హెల్ప్‌లైన్ 1930 కు , సైబర్ రిపోర్టింగ్ పోర్టల్ హెటిటిపి : సైబర్ క్రైమ్. జిఒవి.ఇన్‌కు గాని జిల్లా పోలీస్ వాట్సప్ప్ నెంబర్ 9440900005 కు గాని, సైబర్ మిత్ర 91212 11100కు వెంటనే తెలపాలి.

ప్రజాశక్తి: ఎలాంటి సమాచారం గోప్యంగా ఉంచుకోవాలి?

ఎస్పీ: సైబర్ నేరగాళ్ళు సాంకేతిక పరిజ్ఞానంతో అనేక మార్గాలో నేరాలకు పాల్పడే అవకాశముంది. ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్లు వేలిముద్రలను ఆధారంగా చేసుకొని ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ఈ తరహా మోసంలో మొదటగా సైబర్ నేరగాళ్లు మీ వ్యక్తిగత వివరాలను అనగా ఆధార్ కార్డు వివరాలు, మీ బ్యాంకు ఖాతా వివరాలు, మీ వేలి ముద్రలను వివిధ మార్గాల ద్వారా సేకరిస్తారు. ఆ విధంగా సేకరించిన మీ ఖాతా, వేలిముద్రల వివరాలను ఉపయోగించి మీ ఖాతా నుండి డబ్బులను డ్రా చేసుకుంటున్నారు. ఈ విధమైన డబ్బును డ్రా చేసే పద్ధతినే ఎఈఎస్‌పి ఆధార్ ఎన్‌ఎబుల్డ్ పేమెంట్ సిస్టం అని అంటారు. ఈ ఎఈపిఎస్ ద్వారా డబ్బులను పొందటం కోసం మీ ఖాతాకు లింకు అయిన ఆధార్ కార్డు వివరాలతో పాటు మీ వేలి ముద్రలు అవసరం. ఈ ఎఈపిఎస్ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడైతే ఏటిఎం సౌకర్యం అందుబాటులో ఉండదో ఆ ప్రాంతాలలో నగదును ప్రజలు తీసుకోవడం కోసం కల్పించారు. ఈ రకంగా నగదును రూ. 10,000లలోపు మన సౌకర్యం నిమిత్తం డ్రా చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ఈ రకంగా బ్యాంక్‌ఖాతాను బట్టి ఎన్ని సార్లు అయినా సైబర్ నేరగాళ్లు ఈ సౌకర్యాన్ని వినియోగించి ఖాతాదారుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు.

ప్రజాశక్తి: సైబర్ నేరగాళ్ళు భారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ సూచిస్తోంది?

ఎస్పీ: మీరు బ్యాంక్ ఖాతాకు ఇచ్చిన ఆధార్ కార్డు ప్రూఫ్ స్థానంలో ఇతర ఐడి ప్రూఫ్‌ను ఇవ్వండి. మీరు తరచుగా మీ ఖాతా బ్యాలెన్సును చెక్ చేసుకోండి. మీ వ్యక్తిగత సమాచారాన్ని, వేలిముద్రలను అనవసరంగా ఇవ్వకండి. మీకు ఆధార్ ద్వారా డబ్బు ఉపసంహరణ అవసరం లేదు అనుకుంటే మీరు వెంటనే మీ బ్యాంక్‌కి వెళ్లి మీ ఖాతాకి ఉన్నటువంటి ఆధార్ ద్వారా డబ్బు డ్రా చేసుకునే ఆప్షన్ డిసేబుల్ చేపించుకోవాలి. గూగుపే స్టోర్ నుండి మా ఆధార్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ఇన్స్టాల్ చేసుకోవాలి. తర్వాత ఓపెన్ యాప్‌కి వెళ్లి యాక్సెస్ ఆల్ కు ఆలో చేయాలి. రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ ఎంట్రీ చేసి మొబైల్‌కు వచ్చిన ఓటిపీ ఎంటర్ చేయాలి. ఆధార్ నెంబర్‌ను రిజిస్టర్ చేసుకోవాలి. ఎంటర్ ఆధార్ నెంబర్ అండ్ క్యాష్‌చెక్ నెంబర్ రిక్వెస్టెడ్ ఓటిపి అని వస్తుంది. వెరిఫై ఎంటర్ నొక్కాలి. ఆధార్ లాక్ వస్తుంది. ఇలా చేయడం వల్ల సైబర్ నేరగాళ్ళు ఉచ్చులో పకుండా జాగ్రత్త పడవచ్చు.

సామాలమ్మకు సినీ నటుడి పూజలు

పూజలు చేస్తున్న నటుడు

ప్రజాశక్తి-నగరి: బాలకృష్ణ హీరోగా నటించిన భగవంత్ కేసరి సినిమాలో శ్రీలీల ప్రేమికుడుగా నటించిన నటుడు యువ ఆదివారం నగరి సామాల మ్మ ఆలయంలో పూజలు చేశారు. గ్రామ స్తులు ఆయనకు ఆలయ మర్యాదలతో సత్కరించారు. సినీనటుడుతో ఫోటో దిగి యువకులు సందడి చేశారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-నగరి: స్థానిక పిసిఎన్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి, రుయా ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో రుయా ఆసుపత్రి విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ భారతి, కార్డియాలజిస్ట్ వెంకటరమణ, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సాయి భావన తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-శాంతిపురం: స్థానిక పరమహంస యోగానంద పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరించారు. నెల్లూరు ఆదాని వరల్డ్ స్కూల్లో జరుగుతున్న అండర్17 సౌత్ జోన్ పోటీల్లో యోగానంద పాఠశాలకు చెందిన కిరణ్‌రాజ్ హైజంప్‌లో రెండవ స్థానంలో నిలిచాడు. కిరణ్‌రాజ్‌ని పాఠశాల చైర్మన్ గోపాల్ అగర్వాల్, ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సెన్, ఉపాధ్యాయులు రాము అభినందించారు.

టెన్నికాయిట్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి-సోమల: రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు సోమల జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఎస్ఆర్‌పురం మండలంలో జరిగిన అండర్17, 14 జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచారు. దీంతో పాఠశాలకు చెందిన మహ్మద్ అనాస్, పఠాన్ రిహాన్, మహ్మద్ అఫ్రోజ్, సాయి మదన్‌లు ఎంపికయ్యారు. త్వరలో పశ్చిమగోదావరి జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని పిడి కరుణానిధి తెలిపారు.

టపాకాయల దుకాణాలకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-సోమల: దీపావళి సందర్భంగా టపాకాయల దుకాణాలు అనుమతి కోసం నిర్వహకులు ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సోమల, సదుం మండలాల్లో తత్కాలిక దుకానాలు ఏర్పాటు తప్పనిసరి ముందస్తు అనుమతి ఉండాలన్నారు. అందుకు నిర్వాహకులు ఆధార్, గతంలో పొందిన లైసెన్స్ కాపీ, చలానా పత్రం, పాన్‌కార్డు, ఎన్ఒసి, కలెక్టర్ అనుమతి పత్రం, టపాకాయల విక్రయ ప్రాంత వివరాలతో సంప్రదించాలన్నారు. పుంగనూరు అగ్నిమాపక కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

వినియోగదారుల సౌకర్యానికే టవర్ల ఏర్పాటు

టవర్ పనులు పరిశీలిస్తున్న జిఎం అమరేంద్రరెడ్డి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: వినియోగదారుల సౌకర్యం కోసమే బిఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆ శాఖ జనరల్ మేనేజర్ అమరేంద్రరెడ్డి తెలిపారు. మండలంలోని పాచిగుంట వద్ద కొత్త ఏర్పాటవుతున్న టవర్ పనులను ఆయన ఆదివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, ప్రజల నుండి వచ్చిన అభ్యర్థన మేరకు మొబైల్ సిగ్నల్స్ కోసం టవర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఫైబర్‌నెట్ కనెక్షన్ ద్వారా రూ.399, రూ.499, రూ.599 కనెక్షన్‌లు పొందితే ఇంటర్‌నెట్, కాల్స్ సౌకర్యం లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ సురేంద్రనాథ్, సబ్ ఇంజనీర్ శ్రీనివాసులు, జెటిఓ సిద్దయ్య, ఐఎన్ఆర్ జెఈ నర్సింహారెడ్డి, లైన్‌మెన్ జీవరత్నం పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన పట్టణంలోని మిట్టకండ్రిగ సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. సుమారు 55 ఏళ్ల వయస్సున్న మహిళ రోడ్డు దాటుతుండగా శ్రీకాళహస్తి నుంచి తిరుపతి వైపు వెళుతున్న పల్లెవెలుగు బస్సు వేగంగా ఢీ కొంది. ఈ ఘటనలో ఆ మహిళ అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. వన్‌టౌన్ సీఐ అంజూ యాదవ్ ఘటనా వివరాలు సేకరించారు.

జనసేన భారీ ర్యాలీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రానున్న ఎన్నికల అనంతరం శ్రీకాళహస్తి గడ్డ జనసేన అడ్డాగా మారబోతోందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినుత కోటా అన్నారు. ఇటీవలే జనసేనలో భాగంగా స్థానిక ఏపీసీడ్స్ సర్కిల్ నుంచి వేలాది గా తరలి వచ్చిన జనసైనికులు, నాయకులు, వీర మహిళలతో కలిసి ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఏపీ సీడ్స్ పవన్ కల్యాణ్ అంటూ నినాదాలు చేశారు. ఇటీవలే వెళ్లి ఈ రాష్ట్రానికి పవన్ కల్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరిస్తూ, వైసీపీ చేస్తున్న అరాచకాలను ఎండగడతామని వినుత స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో జనసేన-టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కాబోతోందని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ర్యాలీ అనంతరం నియోజకవర్గ ముఖ్య నాయకులు, జనసైనికులు, వీర మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి రానున్న ఎన్నికల్లో గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం దిశ నిర్దేశం చేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి వేల సంఖ్యలో జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

నిధులు మంజూరు పత్రాలు అందజేత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తిరుమల తిరుపతి దేవస్థానం, దేవదాయ శాఖ సహకారంతో 10 ఎస్సీ, ఎస్టీ గ్రామాలకు చిన్న గుడుల నిర్మాణానికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరైన నిధుల పత్రాలను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి ఆదివారం అందించారు. ఒక్కొక్క గుడికి రూ 10 లక్షల చొప్పున మొత్తం 32 గుడులకు రూ.3.20 కోట్లు మంజూరు చేశారని ఎమ్మెల్యే తెలిపారు.

సీనియర్ లెక్చరర్‌కు ప్రభుత్వ ప్రశంస

ప్రజాశక్తి - పిచ్చాటూరు: తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం నీరువాయి గ్రామానికి చెందిన ఎ.నందగోపాల్, నాగారి దంపతుల కుమారుడు సీనియర్ లెక్చరర్ ఎన్ సుభాష్ చంద్రబోస్ చంద్రగిరి పాలిటెక్నిక్ కాలేజ్ లో హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ గా పనిచేస్తున్నారు. పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం పాఠ్య పుస్తకం రచయితగా సుభాష్ ను రాష్ట్రప్రభుత్వం ఆమోదించింది. విజయవాడలో జరిగిన సన్మాన కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చైర్మన్ కమిషనర్ ద్వారా ఫస్ట్ ఇయర్ టెక్స్ట్ బుక్ అండ్ లేబొరేటరీ మాన్యువల్ సర్టిఫికెట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా సుభాష్ సోదరి కేంద్రీయ నిఘా మహిళా పోలీస్ ఎం లక్ష్మీ విజయ కుమారి, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు స్ఫూర్తిదాయకం: కమిషనర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు పలువురికి స్ఫూర్తిదాయకమని శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు ఆదివారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ బాబు మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఎన్నో ఏళ్లుగా వికలాంగుల కోసం సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. సాయం పొందుతున్న ప్రత్యేక ప్రతిభావంతులు తాము స్వశక్తితో ఎదిగేందుకు బాటలు వేసుకోవాలని పిలుపు నిచ్చారు. బాబు, రాజేశ్వరరావు, హరి నాయుడు పాల్గొన్నారు.

గుజిరి వ్యాపారులపై దాడులకు ఖండన

ప్రజాశక్తి - క్యాంపస్ : నగర ప్రజలు, కంపెనీలు, షాపులు వాడేసిన ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్, వాటర్ బాటిల్స్ లక్ష రకాల వస్తువులను సమీకరించి రీసైక్లింగ్ చేస్తూ పర్యావరణానికి మేలు చేస్తున్న గుజిరి వ్యాపారులపై అధికారుల దాడులను ఏఐటియుసి తీవ్రంగా ఖండించింది. ఆదివారం ఉదయం 10 గంటలకు గంధమనేని శివయ్య భవన్, బైరాగి పట్టెడ నందు తిరుపతి నగర గుజిరి వ్యాపారుల సంఘం (ఏఐటియుసి) మహాసభ రాము అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నగరంలో 200పైగా గుజిరి వ్యాపారుల షాపులు ఉన్నాయని అందులో 2000 మందికి పైగా గుజిరి కార్మికులు తోపుడు బండ్లపై, రిక్షాలపై, ఆటోల్లో నగరంలోని పలు ప్రాంతాలలో ప్లాస్టిక్ బాటిల్స్ , వేస్ట్ ను సమీకరించి నగరాన్ని సుబ్రపరచడంలో కార్పొరేషన్ అధికారులకు సహాయంగా ఉండడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు . ప్రధానంగా ప్లాస్టిక్ బాటిల్స్ భూమిలో కరగాలంటే వంద సంవత్సరాలు పడుతుందా న్నారు. ఈ ప్లాస్టిక్ బాటిల్ వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని కూడా అన్నారు. నగరంలో లక్షలాది మంది యాత్రికులు వాటర్ బాటిల్ వాడి పడేస్తుంటే వాటన్నిటిని సమీకరించి రీసైక్లింగ్ చేయడంలో గుజిరి వ్యాపారులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న వీరిని కార్పొరేషన్ అధికారులు గుర్తించి వ్యాపారానికి కావలసిన షెడ్లు నిర్మించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ఈ అధికారులపై ఉందన్నారు. ఈ మహాసభలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి, జిల్లా సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, సిహెచ్ శివకుమార్ గుజిరి వ్యాపారుల సంఘం నగర ప్రధాన కార్యదర్శి అల్లా బక్ష, దాము, అలీ బాషా, అజ్జిమ్, పళని, రాధాలత, బాలన్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

ఎస్వీయూ అకడమిక్ కన్సల్టెంట్స్ సమస్యలు పరిశీలించండి

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్వీయూ అకాడమిక్ కన్సల్టెంట్ న్యాయమైన సమ స్యలను పరిష్కరించాలని ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, నేతలు ఎమ్మెల్సీలకు ఆదివారం వినతి పత్రం ఇచ్చారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న సదస్సుకు విచ్చేసిన తూర్పు రాయలసీమ టీచర్ ఎం.ఎల్.సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణ, గుంటూరు రాయలసీమ టీచర్స్ ఎమ్మెల్సీ కల్పలత రెడ్డిలను కలిసి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ అకడమిక్ కన్సల్టెంట్స్ సమస్యల్ని విన్నవించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష , కార్యదర్శులు కల్లూరు కిషోర్ రెడ్డి, ఐఎస్ కిషోర్ లు మాట్లాడుతూ జగనన్న ప్రజా సంకల్ప యాత్ర 79వ, 129వ రోజులలో అకడమిక్ కన్సల్టెంట్స్ జగనన్నను కలసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. స్పందించిన వారు మన ప్రభుత్వం వచ్చాక ఉద్యోగ భద్రత కల్పించి క్రమబద్ధీకరిస్తామని జగనన్న హామీఇచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్స్ కు జగనన్న హామీ మేరకు ఉద్యోగ భద్రత కల్పించి భర్తీ రిక్రూట్మెంట్ ప్రక్రియ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, దాము, ప్రవీణ్, దీన్ దయాళ్, శ్రీలత,సంధ్య, జగదీ శ్వరి, వేణు, రమణ, కవిత, సుధేష్ణ, వీరారెడ్డి, మహాదేవ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం వార్షికోత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఐదవ వార్షికోత్సవం తిరుపతి రెడ్డి భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన రెడ్డి సంఘం ప్రతినిధులు వైదిలింగం రెడ్డియర్, రాయలసీమ పరిరక్షణ సమితి అధ్యక్షులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి, సంఘం గౌరవ అధ్యక్షులు గట్టి రెడ్డి భయప రెడ్డి, స్థానిక నాయకులు డాలర్స్ దివాకర్ రెడ్డి, నవీన్ రెడ్డి, రాష్ట్ర సలహాదారులు సైకం రామకృష్ణ రెడ్డి- తదితరులు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ రెడ్లకు ప్రభుత్వానికి వారధిలా ఉంటూ రెడ్లకు భరోసా ఇస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం నాయకులకు, ప్రతినిధులకు 5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు అని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం 5వ వార్షికోత్సవంకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలు రాష్ట్రాల రెడ్డి సంఘాల నేతలకు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు. వివిధ జిల్లాలలో రెడ్ల ఐక్యత కోసం రాజకీయాలకు అతీతంగా రెడ్ల ఐక్యత సభలు నిర్వహించామని, ప్రభుత్వ పెద్దల దగ్గరకు రెడ్ల సమస్యలను తీసుకెళ్లాలని అన్యాయంగా రెడ్లపై పెట్టే – ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసులకు వ్యతిరేకంగా పోరాటాలు చేశామని అవసరమైన వారికి ఉచిత న్యాయ సేవలు అందిస్తున్నామ అన్నారు. పేద రెడ్డి విద్యార్థులకు, మహిళలకు తోచినంత ఆర్థిక సహాయం చేశామన్నారు. రెడ్ల హక్కుల కోసం పలు పోరాట కార్యక్రమాలు నిర్వహించి కొన్ని సాధించామన్నారు. వాటిలో విద్యా, ఉద్యోగాలలో 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు, రెడ్డి కార్పొరేషన్, ఈబిసి నేస్తం లాంటి పథకాలను సాధించుకున్నామని తెలిపారు. వార్షికోత్సవానికి ముందు జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను సభలో ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులచే 2024 జనవరి 7వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలో "స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి" విగ్రహ ఆవిష్కరణ, బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గట్టిరెడ్డి భయ్యపు రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు బైరెడ్డి అరుణకుమారి, యువజన విభాగం అధ్యక్షుడు జి. భరత్ రెడ్డి, న్యాయ విభాగం కన్వీనర్ కే. రామకృష్ణ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు దండు ధర్మారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.గోపాల్ రెడ్డి, కోశాధికారి పట్నం సురేంద్ర రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి, సాంబశివా రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, మహిళ విభాగం రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, రాష్ట్ర నాయకులు విశ్వనాథ రెడ్డి, దామోదర్ రెడ్డి, వడ్డే ప్రభాకర్ రెడ్డి, నారుపల్లి జగన్ మోహన్ రెడ్డి, రామ కృష్ణ రెడ్డి, నాగేశ్వర రెడ్డి, బసవపున్న రెడ్డి, వెంకట రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, డాక్టర్ ఎ.సుదర్శన రెడ్డి, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జగన్‌కి కళ్లు తెరిపిద్దాం..: టిఎన్ఎస్ఎఫ్

ప్రజాశక్తి -వెంకటగిరి: 'బాబుకు బెయిలు జగనుకు జైలు, నిజం గెలవాలి' అంటూ ఆదివారం త్రిభుజ సెంటర్ లో టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగోడి నాగేశ్వరావు ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రూరల్ అధ్యక్షుడు పప్పు చంద్రమోహన్ రెడ్డి, సుధాకర్, నరసింహులు, బాబు, చలపతి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్‌లో జగనాసురుడి పాలనను అంతమొందిద్దామని పుత్తూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు పేర్కొన్నారు. పుత్తూరు మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ముమ్మడి ఉషారాణి ఆధ్వర్యంలో కళ్యాణపురంలో "జగనన్న కళ్ల తెరిపిద్దాం"ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళ్లకు గంతలు కట్టుకుని 'జగన్ కళ్ల తెరిపించాలి.. నిజం గెలవాలి..' అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు టీఎన్టీయూసీ అధ్యక్షుడు రావిళ్ల మాధవ నాయుడు, పుత్తూరు రూరల్ మండల మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్, టీడీపీ నాయకులు క్రిష్ణకుమార్, సుబ్రమణ్యం నాయుడు, కన్నన్, గోపీనాథ్, శంకరాచ్చారి, రాము, లక్ష్మీ, పెంచలయ్య, గౌస్, వేలు, భాను, వినీత్, హేవంత్, శీనా తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: అక్రమాలు, అన్యాయాలకు పాల్పడుతున్న సీఎం జగన్ కు కళ్ల తెరిపించాలంటూ మాజీ ఎమ్మెల్యే కళ్లకు గంతలు కట్టుకుని ఆదివారం నిరసన తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు వేసిన సంకెళ్ల బద్దలవ్వాలని జగనాసురునికి ఇప్పటికైన కనువిప్పు కలగాలంటూ నినాదాలు చేశారు. 'నిజం గెలవాలి.. నిజమే గెలవాలి' అంటూ ఆకాంక్షించారు. ఎస్సీవి దిలీప్ నాయుడు, గురు దశరథన్, నారాయణ యాదవ్ మోహన్ కిషోర్ నాయుడు, భాస్కర్ నాయుడు, సుదర్శన్ నాయుడు పాల్గొన్నారు.

చంద్రబాబుది అక్రమ అరెస్టుకు నిరసన

తిరుచానూరు: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ చంద్రగిరి నియోజవర్గం, తిరుచానూరు నందు చంద్రగిరి నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆదేశాల మేరకు టిడిపి, జనసేన నాయకులు ఆదివారం నిరసన తెలిపారు. తిరుపతి రూరల్ జనసేన అధ్యక్షులు వెంకట్ రాయల్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడుని కక్షపూరితంగానే అరెస్టు చేశారని, ప్రతిపక్షాలను అణచివేయాలని ఏకైక లక్ష్యంతో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతోందని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆంధ్ర ఓటరు పైన ఉందని, రాబోవు ఎలక్షన్లో జనాలకి మంచి చేసే ఉమ్మడి ప్రభుత్వాన్ని టిడిపి, జనసేన స్థాపిస్తుందని ఆకాంక్షించారు.

క్యాంపస్ : ఎంఆర్ పల్లి కూడలి గాంధీ విగ్రహం వద్ద టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో "నిజం గెలవాలి" అని నినాదాలతో జగనాసురా చీకటి పాలనకు నిరసనగా కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తప్పుడు కేసులు బనాయించి సాక్ష్యాలు లేక పోవడంతో ఏదో విధంగా కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈరోజు చంద్రబాబు నాయుడుని రాజమండ్రి జైల్లో 51 రోజులుగా ఆయన్ను ఇబ్బందులు పెట్టి మీరు ఏదో సాధించారని అనుకుంటున్నారు. కచ్చితం గా ఐదు నెలల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి ఒక వైసీపీ నాయకుడికి కార్యకర్తకు తగిన గుణపాఠం చెప్తామని మీరు ఎన్ని పస లేని కేసులు పెట్టినా గాలికి కొట్టుకోవడం తప్ప ఉపయోగం లేదు. రానున్న రోజుల్లో మీ క్యాడర్ కి ఇంకా కఠినమైన పరిస్థితి రాబోతున్నా యని ఇప్పటికైనా సైకో జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకో వాలని లేకపోతే భూస్థాపితం అవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టి ఎన్ ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్ 19, 20, 22 డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు కొండారెడ్డి, రామచంద్ర రెడ్డి, మధు, నాగేంద్ర, దాము ఆచారి, వినోద్, గంగులయ్య, డేనియల్, సాయి, బాలాజీ పాల్గొన్నారు.

నేడు తిరుపతిలో ఖాది ఫెస్ట్ ప్రారంభం
ఖాదీ ఉత్పత్తులను ఆదరించండి: సీఈఓ

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): దేశ వ్యాప్తంగా ఖాదీ ఉత్ప త్తులను పెంచా లని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఖాదీ విలేజర్స్ బోర్డును ఏర్పాటు చేసిందని, ఖాదీ వారోత్స వా లను ఆయా రాష్ట్ర ప్రభుత్వా లు నిర్వహిం చాలని కేంద్రం ఇచ్చిన ఆదేశాల మేరకు సోమవా రం తిరుపతిలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ (పాత వెంకటేశ్వర థియేటర్) లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరాథ్ చేతులు మీదుగా ఖాదీ ఫెస్ట్- 2023ను ప్రారంభించనున్నారని ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ సీఈవో విఆర్ విజయ రాఘవ నాయక్ తెలిపారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 నుండి నవంబర్ 8వ తేదీ వరకు ఈ ఖాదీ ఫెస్ట్ నిర్వహిస్తారని ఇందులో 30 ఖాదీ, పీఎంఈజీపి, ఆర్ఇజిపి యూనిట్లు, 6 హ్యాండ్లూమ్, 6 హ్యాండీక్రాఫ్ట్స్ స్టాల్ ద్వారా కోటి రూపాయల వ్యాపారం జరగాలని అంచనాతో ఈ ఫెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. దేశీయ ఉత్పత్తులను వినియోగించాలని 1917లో మహాత్మా గాంధీ సబర్మతి ఆశ్రమం వేదికగా ఈ ఖాదీ ఉత్పత్తిని ప్రారంభించారన్నారు. ఆనాటి నుండి అనేక ఒడిదుడుకుల మధ్య ఖాదీ వినియోగం నేడు అత్యధికంగా పెరిగిందని, దేశీయ అమ్మకాల్లో పరిశీలిస్తే 334 శాతం కాదు అమ్మకాలు నమో దవుతున్నాయన్నారు. మొత్తం క్లాత్ వినియోగం అమ్మకాల్లో 20 శాతం ఖాదీ ఉందన్నారు. ఖాదీ అమ్మకాలు విస్తృతంలో భాగంగా కొత్త ఇన్స్ టిట్యూట్ లను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No.1089 of 2022
Between:
Minor L.Mahidhar Chowdary rep by his mother and natural guardian L.Manasa ...**Plaintiff**
And:
L.Chinnaswamy Naidu and others ...**Defendants**
To **SUMMONS TO DEFENDANT**
D2.L.Purandhar Chowdary
S/o L.Chinnaswamy,
Ex-Service man,Kondepalli Village,
Mudigolam Post,Irala Mandal,Chittoor Dist.
Sir, Please take summons that the above suit filed by the plaintiff Minor L.Mahidhar Chowdary rep by his mother and natural Guardian L.Manasa for Partition, allotment and seperate possession of the Plaintiff's legitmate share in the suit schedule properties and **I.A.No.1084 of 2022** filed for temporary injunction stands posted to **17-11-2023** for your appearance. Therefore please be present either by person or through your Advocate before the above court by **10-30 A.M on 17-11-2023** and file your written statement in the suit and counter in IA if any in the above matter without fail, otherwise the above matter will be decided ex-parte.
Sd/-U.SESHADRI NAIDU
Advocate for Plaintiffs
Chittoor, Date. 21-10-2023

IN THE COURT OF THE PRINCIPAL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No. 366 of 2021
Between:
C.Amuda ...Plaintiff
And:
C.Karthik Kumar & others ...Defendants
NOTICE 2ND DEFENDANT
To:
D2) Vijayalakshmi
D/o Late B.Chokkan
residing at 189 Kothapalli Village,
Gudipala Mandal,,
Chittoor District, AP
Sir, Please take notice that above named Plaintiff filed the above suit against you same is posted to 14-11-2023. Hence you are directed to appear before said court on **14-11-2023 at 10-30 A.M** either in person or through your advocate file your objections if any, failing which the matter will be decided according to law.
Sd/-Smt A.S.SARASWATHY
Advocate for Plaintiff
Place : Chittoor, Date: 27.10.2023

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE OF CHITTOOR
O.E.P.No.10 of 2023
O.S.No.593 of 2014
Between:
N.Ramachandra Reddy ...Decree Holder/Plaintiff
And:
M.Pattabhi Reddy ...Judgement Debtor/Defendant
NOTICE TO JUDGEMENT DEBTOR UNDER ORDER 21 RULE 22 OF CPC
To
M.Pattabhi Reddy, aged about 53 years
S/o Viswanatha Reddy,
Hindu,Business and Cultivation,
Goduguchintha Village and Post,
Puthalpattu Mandal, Chittoor District
Sir, The Decree Holder filed the above E.P for attachment and Sale of the E.P schedule properties to realize the amount due under the Decree. The said E.P is posted to **23-11-2023** for your appearance. If you have got any objections you may appear on **23-11-2023 at 10-30 A.M** either in person or through an Advocate,if you failed to do so the matter will be decided exparte.
Sd/-A.NARAYANA REDDY
Advocate for the D.Hr
Chittoor, Date. 28-10-2023

క్రైం కార్నర్

షార్ట్ సర్క్యూట్‌తో లారీ దగ్ధం

దగ్ధమైన లారీ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: క్యాబిన్‌లో షార్ట్ సర్క్యూట్‌కి గురై లారీ దగ్ధమైన సంఘటన ఆదివారం మొగిలి ఘాట్ రోడ్డులో చోటు చేసుకున్నది. సిఐ నాగరాజురావు కథనం మేరకు.. పూల మొక్కలు లోడుతో లారీ రాజమ ండ్రి నుంచి బెంగళూరుకు వస్తోంది. ఆదివారం ఉదయం మొగిలి ఘాట్ రోడ్డు వద్దకు చేరుకోగా క్యాబిన్‌లో షార్ట్ సర్క్యూట్‌కి గురైంది. దీంతో మంటలు చెలరేగాయి. గుర్తించిన డ్రైవర్ వాహనాన్ని రోడ్డు ప క్కన నిలిపేశాడు. ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించాడు. ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే లారీ క్యాబిన్ పూర్తిగా కాలిపోయింది. సుమారు రూ.5 ల క్షల వరకు ఆస్థి నష్టం ఉంటుందని లారీ డ్రైవర్ తెలిపారు. పోలీసులు కేసు ధర్యాప్తు చేస్తున్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: కడుపునొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం రాత్రి మండలంలోని వేపనపల్లి గ్రామ ంలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం మేరకు.. వేపనపల్లి గ్రామానికి చెందిన పుష్ప రాజ్(36) గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. శనివారం రాత్రి అధిక నొప్పి కావడంతో బరించలేక ఇంట్లోనే ఫ్యానుకు ఉరే సుకొని మృతి చెందారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వలంటీర్ ఆకస్మిక మృతి

ప్రజాశక్తి-సోమల: మండలంలోని తమ్మి నాయిని పల్లి పంచాయతీకి చెందిన వలంటీర్ గంగాధర్(34) శనివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెం దారు. ఇంటి వద్ద అకస్మాత్తు కిందపడి స్పృహ లేకుండా పోవడంతో ఆసుపత్రికి తరలించగా ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య భద్రమ్మ, కుమా రుడు వంశీ తేజ(6), కుమార్తె(2)ఉన్నారు. ప్రభు త్వం గంగాధర్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది సంతాపం తెలిపారు.

విద్యుత్ షాక్‌తో జూనియర్ లైన్‌మ్యాన్ మృతి

హరీష్ (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - వెదురుకుప్పం: విద్యుత్ షాక్‌కి గురై జూనియర్ లైన్‌మెన్ మృతి చెందిన సంఘటన మండలంలోని ఆళ్లమడుగు యనమలమంద కాలనీలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. ఆళ్ల మడుగు సచివాలయానికి చెందిన జూనియర్ లైన్‌మెన్ హరీష్(24) ఆదివారం యనమల మంద కాలనీలో విద్యుత్ స్తంబం వద్ద మరమ్మ త్తులు చేస్తున్నాడు. అకస్మాత్తుగా విద్యుత్ షాక్‌కు గురైయ్యాడు. దీంతో స్థానికులు హరీష్‌ని తిరు పతి స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. మార్గ మధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధా రించారు. వెదురుకుప్పం పోలీసులు సంఘటన పై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి
-సిపిఎం నేత వాడ గంగరాజు

సంఘటన వివరాలు తెలుసుకుంటున్న సిపిఎం నేత గంగరాజు

విద్యుత్ షాక్‌తో జూనియర్ లైన్‌మెన్ హరీష్ మృతి చెందిన సంఘటన తెలుసుకున్న సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు స్విమ్స్ వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతికి కారణాలను అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. మరమ్మత్తులు సమయంలో సరఫరా ఎందుకు నిలిపివేయలేదని అనుమానం వ్యక్తం చేశారు. సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇప్పించి, ప్రభుత్వం నుంచి రూ.25లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆర్థిక సాయం అందజేత

జూనియర్ లైన్‌మెన్ హరీష్ మృతి చెందిన సమాచారం అందుకున్న డిప్యూటి సిఎం నారాయణస్వామి తిరుపతి స్విమ్స్ వద్దకు చేరుకున్నారు. మృతిడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారికి ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన పరిహారాన్ని అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

వైస్ ఎంపిపి మృతికి నివాళి

ప్రజాశక్తి-కార్వేటినగరం, వెదురుకుప్పం: పెనుమూరు మండలం వైస్ ఎంపిపి అరుణ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న డిప్యూటి సిఎం నారాయణస్వామి పెనుమూరు మండలం రాజాఇండ్లు గ్రామానికి చేరుకొని ఆదివారం ఆమె భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, వైసిపి జిల్లా నాయకులు నూకతోటి రాజేష్, వైస్ ఎంపిపి అరుణ మృతదేహానికి నివాళులు అర్పించారు. అదేవిధంగా కొల్లాగుంట గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి రామ్(35)మృతి చెందడంతో అక్కడకు చేరుకొని నివాళులు అర్పించి ఆయన కుటుంబాన్ని డిప్యూటి సిఎం ఓదార్చారు. కార్వేటినగరం మండలం, పాదిరికుప్పంకు చెందిన బాలమ్మ(68) అనారోగ్యంతో మృతి చెందగా ఆమెకు నివాళులు అర్పించారు.

యువతకు తీరని అన్యాయం
- టిడిపి నేత డాక్టర్ సురేష్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సురేష్

ప్రజాశక్తి-రామకుప్పం: వైసిపి పాలనలో యువతకు తీరని అన్యాయం జరుగుతోందని టిడిపి కుప్ప ం నియోజకవర్గ విస్తరణ విభాగం కన్వీనర్ డాక్టర్ సురేష్‌బాబు అన్నారు. ఆదివారం మండలంలోని పంద్యాలమడుగు, పిఎంకె తాండలలో తెలుగు యువత సమావేశం నిర్వహించారు. ఉపాధి, ఉ ద్యోగ అవకాశాలు లేక యువతకు తీవ్ర అన్యా యం జరుగుతోందని మండిపడ్డారు. చంద్రబా బు హయాంలో స్వయం ఉపాధి అవకాశాలు కల్పి ంచడానికి ప్రత్యేక పథకాలు రూపొందించామన్నారు. ప్రస్తుత వైసిపి పాలనలో అలాంటి పథ కాలే లేవని అసహనం వ్యక్తం చేశారు. యువత ఏకమై తిరిగి టిడిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మునస్వా మి, ఆనందరెడ్డి, విశ్వనాథ్, గంటలప్పగౌడ్, వెంకటేష్, కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కావాలని పూజలు

ప్రజాశక్తి-వి.కోట: చంద్రబాబును జైలు నుంచి విడుదల చేయాలని టిడిపి నాయకులు ఆదివారం గంధారుమాకులపల్లిలో పూజలు చేశారు. టిడిపి మండల కన్వీనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చౌడప్ప, నాయకులు సోమశేఖర్, రాంబాబు, చంద్రారెడ్డి, జనసేన నేతలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండలంలోని నాలుగురోడ్ల కూడలి వద్ద టిడిపి నాయకులు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బైక్ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ కోకా ప్రకాష్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టిడిపి శ్రేణులు జనార్ధన్‌గౌడ్, లోకనాథం నాయుడు, రమేష్, మోహన్‌నాయుడు, మంజునాథ్, సుదర్శనం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

యదమరి: చంద్రబాబుకు అరెస్టుపై టిడిపి నాయకులు ఆయా గ్రామాల్లో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు మొరార్జీ యాదవ్, నాయకులు వినాయకంగౌండర్, హేమగిరి, అమరనాధనాయుడు, వేణుగోపాల్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విఐటిలో విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వేలూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వేదికగా శనివారం జరిగిన కంపెస్ట్ కార్యక్రమంలో పి.ఇ.ఎస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ వై.వి కృష్ణబాబు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న 11, 12వ తరగతి విద్యార్థులు కామర్స్ విభాగం లో బహుమతులు సాధించారన్నారు. అక్కడ జరిగిన పోటీల్లో విద్యార్థులు "స్కావెంజ్ ద స్కామ్" విభాగంలో వంశీకృష్ణ, మోనిష్, జాహ్నవి రెడ్డి మొదటి బహుమతిని సాధించగా, "బిడ్ బొనం జా" విభాగంలో తుషార్‌ప్రేమ్, పశుపతి, యశ్వంత్, రెడ్డిఅభినవ్, హేమంత్‌రాజ్ తృతీయ బహు మతిని సొంతం చేసుకున్నారు. విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.